సాక్షి
శనివారం | జూన్ | 10 | 2017
Portal Updates:
www.sakshieducation.com
→ B.Sc. (Hons) Community Science 2017 at PJTSAU, Hyderabad
→ AP Mahesh Cooperative Bank: PO Online Exam Call Latter
→ AP & Telangana Inter Supplementary Results Available
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# లక్నో ఒప్పందం ఎవరి మధ్య జరిగింది?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

## ఆధునిక యుగం - స్వాతంత్ర్యోద్యమం

### మాదిరి ప్రశ్నలు

**1.** నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టిన తొలి భారతీయ సంస్థానం ఏది?
1) నాగ్‌పూర్ 2) సతారా
3) మునగాల 4) బరోడా

**2.** కింది వారిలో తొలి స్వతంత్ర భారత కేంద్ర మంత్రివర్గంలో గనులు, విద్యుత్ వ్యవహారాల శాఖా మంత్రిగా పనిచేసిన వారెవరు?
1) ఎన్.వి. గాడ్గిల్ 2) జగ్జీవన్‌రామ్
3) డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ
4) బల్‌దేవ్ సింగ్

**3.** పరిపాలనా రహస్యాల చట్టాన్ని కర్జన్ ఎప్పుడు ప్రవేశపెట్టాడు?
1) 1901 2) 1903
3) 1904 4) 1906

**4.** కింది వారిలో 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' స్థాపించిన వారెవరు?
1) జయప్రకాశ్ నారాయణ్
2) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
3) కె.ఎం. మున్షీ
4) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్

**5.** ప్రవాస భారత ప్రభుత్వాన్ని ఎక్కడ ఏర్పాటు చేయడంలో మౌలానా బర్కతుల్లా కీలక పాత్ర వహించారు?
1) సింగపూర్ 2) రంగూన్
3) కాబూల్ 4) బాంకాక్

**6.** చంపారన్ సత్యాగ్రహంలో గాంధీజీని అనుసరించిన వారెవరు?
1) బాలక్‌సింగ్ 2) జై నారాయణ్ వ్యాస్
3) జె.బి. కృపలానీ
4) గోపాలకృష్ణ గోఖలే

**7.** బ్రిటిషర్ల పాలనా కాలంలో భారత్‌లో ఏర్పడిన తొలి విశ్వవిద్యాలయం ఏది?
1) కలకత్తా విశ్వవిద్యాలయం
2) మద్రాస్ విశ్వవిద్యాలయం
3) బొంబాయి విశ్వవిద్యాలయం
4) పంజాబ్ విశ్వవిద్యాలయం

**8.** కర్జన్ విల్లే అనే ఆంగ్లాధికారిని కాల్చి చంపిన వారెవరు?
1) మదన్‌లాల్ ధింగ్రా
2) రాస్‌బిహారీ బోస్
3) సచిన్ సన్యాల్ 4) జె.ఎం. ఛటర్జీ

**9.** కింది వారిలో పెద్దమనుషుల ఒప్పందంలో లేని వారెవరు?
1) మర్రి చెన్నారెడ్డి 2) దర్శి చెంచయ్య
3) జె.వి. నరసింగరావు
4) గౌతు లచ్చన్న

**10.** 'ఆంధ్రా తంజావూర్' అని ఏ ప్రాంతాన్ని పిలిచేవారు?
1) బొబ్బిలి 2) వేటపాలెం
3) మచిలీపట్నం 4) పొందూరు

**11.** కింది వాటిలో లార్డ్ రిప్పన్ ఏ పార్టీకి చెందిన వ్యక్తి?
1) కన్జర్వేటివ్ పార్టీ
2) సోషలిస్ట్ పార్టీ
3) లిబరల్ పార్టీ 4) డెమోక్రటిక్ పార్టీ

**12.** మహారాణా రంజిత్ సింగ్ రాజధాని ఏది?
1) పెషావర్ 2) అమృత్‌సర్
3) లాహోర్ 4) రూపార్

**13.** 'బ్లూ వాటర్ పాలసీ' రూపకర్త ఎవరు?
1) ఆల్బూకర్క్
2) ఫ్రాన్సిస్-డి- ఆల్మీడా
3) సర్ ఐర్‌కూట్
4) రాబర్ట్ క్లైవ్

**14.** చౌదర్ చెరువు నీటి కోసం బి.ఆర్. అంబేడ్కర్ 'మహద్' పోరాటాన్ని ఏ సంవత్సరంలో నిర్వహించారు?
1) 1927 2) 1929
3) 1931 4) 1933

**15.** కింది వాటిలో సరైన జత?
1) చిన్నపరెడ్డి – కోటప్పకొండ సంఘటన
2) కుమ్రంభీం – జల్ జమీన్ జంగిల్
3) రాంజీగోండు – వెయ్యి ఉరుల మర్రి
4) పైవన్నీ సరైనవే

**16.** 'ఇండియన్ హెర్క్యులస్' అని ఎవరిని పేర్కొంటారు?
1) దండమూడి రాజగోపాలరావు
2) సి.కె. నాయుడు
3) ఏటుకూరి నరసయ్య
4) కోడి రామ్మూర్తి

**17.** 'రయ్యత్ పత్రిక'ను మందముల నరసింగరావు కింది ఏ భాషలో ముద్రించాడు?
1) ఇంగ్లిష్ 2) ఉర్దూ
3) పర్షియన్ 4) మరాఠీ

**18.** 'పోప్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం' అని ఎవరిని పిలిచేవారు?
1) సి.వై. చింతామణి
2) ఖాసా సుబ్బారావు
3) రాజారామ్మోహన్ రాయ్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

**19.** 'నీలగిరి యాత్ర' గ్రంథకర్త ఎవరు?
1) కోలా శేషాచల కవి
2) ఏనుగుల వీరాస్వామి
3) సురవరం ప్రతాపరెడ్డి
4) భాగ్యరెడ్డి వర్మ

**20.** లక్నో ఒప్పందం ఎవరి మధ్య జరిగింది?
1) ముస్లిం లీగ్ – బ్రిటిష్ ప్రభుత్వం
2) అంబేడ్కర్ – గాంధీ
3) జాతీయ కాంగ్రెస్ – ముస్లిం లీగ్
4) గాంధీజీ – నేతాజీ బోస్

**21.** కింది వారిలో బేసిక్ ఎడ్యుకేషన్ బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టిన వ్యక్తి?
1) ఎం.కె. గాంధీ
2) విఠల్‌భాయ్ పటేల్
3) సర్ జాకీర్ హుస్సేన్
4) కె.ఎం. మున్షీ

**22.** 'ఒడయార్ సంస్థానాధీశులు' ఏ రాజ్యానికి చెందినవారు?
1) మైసూర్ 2) ట్రావెన్‌కోర్
3) కథియవాడ్ 4) సంబల్‌పూర్

**23.** నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు ఎప్పుడు శంకుస్థాపన చేశారు?
1) 1953 మార్చి 9
2) 1955 డిసెంబర్ 10
3) 1957 ఏప్రిల్ 21
4) 1959 ఆగస్టు 15

**24.** 'సోషల్ సర్వీస్ లీగ్'ను ఎన్.ఎం. జోషి



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

ఎక్కడ స్థాపించారు?
1) బొంబాయి 2) కలకత్తా
3) లాహోర్ 4) పూనా

**25.** ఏ ప్రాంతంలో జరిగిన బాంబు దాడిని సమర్థించి, ప్రచురించినందుకు తిలక్ ఆరేళ్ల శిక్ష అనుభవించారు?
1) ముజఫర్‌పూర్ 2) నాసిక్
3) తెనాలి 4) కాకోరి

**26.** హరిజనులను దేవాలయ ప్రవేశం చేయించాలని ఏ ఐఎన్‌సీ సమావేశంలో తీర్మానించారు?
1) 1948 జైపూర్ 2) 1924 బెల్గాం
3) 1923 కాకినాడ 4) 1929 లాహోర్

**27.** బాలగంగాధర తిలక్ జయంతిని ఏ రోజున నిర్వహిస్తారు?
1) జూలై 23 2) ఆగస్టు 1
3) ఏప్రిల్ 16 4) డిసెంబర్ 6

**28.** కింది వారిలో **1947** మొదటి కేంద్ర మంత్రివర్గంలో లేని వ్యక్తి?
1) ఎన్.వి. గాడ్గిల్
2) సర్దార్ బలదేవ్ సింగ్
3) సి.హెచ్. బాబా 4) యు.ఎన్. దేబర్

**29.** **1927** సైమన్ కమిషన్ ఏర్పాటు సమయంలో ఇంగ్లాండ్ ప్రధాని ఎవరు?
1) లాయిడ్ జార్జి
2) రామ్సేమాక్ డోనాల్డ్
3) స్టాన్లీ బాల్ డ్విన్
4) పాలిమర్ స్టోన్

**30.** 'ఫెర్గూసన్ కాలేజీ' అనే తొలి ప్రైవేట్ భాగస్వామ్య కళాశాలను పూనాలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1883 2) 1885
3) 1887 4) 1893

**31.** పాండిచ్చేరిలో అరవిందాశ్రమం ఏర్పాటుకు కిందివారిలో కీలక పాత్ర వహించిన వ్యక్తి?
1) అనిబిసెంట్ 2) నెల్లీసేన్ గుప్తా
3) మీరా రిచర్డ్ 4) మార్గరేట్ నోబుల్

**32.** వివేకానందుడి శిష్యురాలు సిస్టర్ నివేదిత ఏ దేశస్తురాలు?
1) జర్మనీ 2) ఉత్తర ఐర్లాండ్
3) అమెరికా 4) రష్యా

**33.** 'స్వరాజ్యం నా జన్మ హక్కు, దాన్ని నేను సాధించి తీరుతాను' అని తిలక్ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1914 2) 1915
3) 1916 4) 1919

**34.** కింది వారిలో 'విజయ' అనే తమిళ దిన పత్రిక స్థాపకులెవరు?
1) త్యాగరాజ శెట్టి 2) చిదంబరం పిళ్లై
3) ఇ.వి. రామ స్వామినాయకర్
4) సుబ్రమణ్య భారతి

**35.** కింది వారిలో సైమన్ కమిషన్‌లో సభ్యుడు కాని వారెవరు?
1) క్లెమెంట్ అట్లీ 2) హ్యారీ లెవీలాసన్
3) జార్జి లెన్బాక్స్ 4) పెథిక్ లారెన్స్

**36.** కింది వాటిలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాసిన గ్రంథం ఏది?
1) సత్యార్థ ప్రకాశిక
2) పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా
3) బుద్ధ అండ్ కారల్‌మార్క్స్
4) అర్కిటిక్ హోం ఆఫ్ ఆర్యన్స్

**37.** 'రవి అస్తమించని సామ్రాజ్య నిర్మాతలు' అని ఎవరిని అనేవారు?
1) డచ్చివారు 2) బ్రిటిషర్లు
3) పోర్చ్‌గీసువారు 4) ఫ్రెంచ్‌వారు

**38.** కింది వాటిలో సరైన జత ఏది?
1) ఎడ్మంట్ షార్కీ – హితవాదిని పత్రిక
2) కందుకూరి వీరేశలింగం – హితకారిణి సమాజం
3) సామినేని ముద్దు నరసింహం – హితసూచిని గ్రంథం
4) పైవన్నీ సరైనవే

**39.** బ్రిటిషర్లు భారత్‌లో విద్యాభివృద్ధికి ఏ సంవత్సరంలో రూ.10 లక్షలు కేటాయించారు?
1) 1813 2) 1833
3) 1853 4) 1858

**40.** కింది వాటిలో బార్డోలీ భూమి శిస్తు కోసం ఏర్పాటు చేసిన కమిషన్ ఏది?
1) రిచర్డ్ స్ట్రాచీ కమిషన్
2) మాక్స్ వెల బ్రూమ్ కమిషన్
3) బట్లర్ కమిషన్ 4) మాక్‌డోనాల్డ్

**41.** స్వతంత్ర భారతదేశంలో నిర్వహించిన తొలి ఐఎన్‌సీ వార్షిక సభకు అధ్యక్షుడు ఎవరు?
1) పట్టాభి సీతారామయ్య
2) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
3) జవహర్‌లాల్ నెహ్రూ
4) మౌలానా అబుల్ కలాం ఆజాద్

**42.** కింది వాటిలో భారత్‌లో 1853 చార్టర్ చట్టంలోని ముఖ్యాంశం ఏది?
1) క్రైస్తవ మిషనరీలను విస్తరించుకోవచ్చు
2) ఐసీఎస్ పరీక్ష ద్వారా అధికారుల నియామకం
3) బాల్య వివాహాల నిషేధం
4) సతీసహగమన పునరుద్ధరణ

**43.** భారత జాతీయ కాంగ్రెస్‌కు గాంధీజీ ఎప్పుడు రాజీనామా చేశారు?
1) 1930 2) 1931
3) 1934 4) 1936

**44.** కింది వారిలో భారత జాతీయ కాంగ్రెస్ కోశాధికారిగా పనిచేసిన వారెవరు?
1) జె.ఆర్.డి. టాటా
2) అమీన్ చంద్ 3) ఘనశ్యాందాస్ బిర్లా
4) జమ్నాలాల్ బజాజ్

**45.** 'కాంగ్రెస్ పులి' అని ఆంగ్లేయులు ఎవరిని పిలిచేవారు?
1) స్వామి రామానందతీర్థ
2) కల్లూరి సుబ్బారావు
3) కడప కోటిరెడ్డి
4) అయ్యదేవర కాళేశ్వరరావు

**46.** 'ఆగస్టు ప్రతిపాదన'ను చేసిన వైశ్రాయ్ ఎవరు?
1) లిన్ లిత్ గో 2) వేవేల్
3) మౌంట్ బాటెన్ 4) రీడింగ్

**47.** 'పోర్ట్ పోలియో విధానం' ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 1861 2) 1871
3) 1881 4) 1891

**48.** 'పిట్ ఇండియా చట్టం – **1784**' ప్రకారం భారత ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకు ఎంత మంది సభ్యులతో బోర్డ్ ఆఫ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేశారు?
1) 4 2) 5 3) 6 4) 7

**49.** 'బొంబాయిని కట్నం'గా పోర్చుగీసు వారు ఎవరికి ఇచ్చారు?
1) రెండో జేమ్స్ 2) మొదటి జేమ్స్
3) మొదటి చార్లెస్ 4) రెండో చార్లెస్

**50.** కింది వాటిలో సరైన జత ఏది?
1) ఇండియన్ మ్యూటినీ –జి.బి. మాలిసన్
2) ద గ్రేట్ రెబెల్లియన్ – అశోక్ మెహతా
3) ద కాజెస్ ఆఫ్ ఇండియన్ మ్యూటినీ – సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్
4) పైవన్నీ సరైనవే

**51.** 'గదర్ పార్టీ'ని ఎప్పుడు స్థాపించారు?
1) 1913 జనవరి 26
2) 1913 నవంబర్ 1
3) 1913 అక్టోబర్ 16
4) 1913 మార్చి 18

**52.** 'జాకోబియన్ క్లబ్, స్వేచ్ఛా వృక్షం'ని టిప్పు సుల్తాన్ ఎక్కడ ఏర్పాటు చేశాడు?
1) మంగళూరు 2) శ్రావణ బెళగొళ
3) శ్రీరంగపట్నం 4) కూర్గ

**53.** కెప్టెన్ హాకిన్స్ ఏ నౌకలో భారత్‌కు వచ్చాడు?
1) గ్లోబ్ 2) హెక్టర్
3) ఆర్మగెడ్టాన్ 4) డ్రాగన్

**54.** కల్లూరు సుబ్బారావు నిర్వహించిన పత్రిక ఏది?
1) జన్మభూమి 2) లోకమాన్య
3) చింతామణి 4) స్వరాజ్య

**55.** శివాజీ పట్టాభిషేకానికి **(1674)** హాజరైన ఆంగ్లేయుడు ఎవరు?
1) అక్సింగ్టన్ 2) గెరాల్డ్ ఆంగ్లియర్
3) జాబ్ చార్నాక్ 4) ఫ్రాన్సిస్‌డే

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 3 | 4) 4 | 5) 3 |
| 6) 3 | 7) 1 | 8) 2 | 9) 2 | 10) 1 |
| 11) 3 | 12) 3 | 13) 2 | 14) 1 | 15) 4 |
| 16) 4 | 17) 2 | 18) 1 | 19) 1 | 20) 3 |
| 21) 4 | 22) 1 | 23) 2 | 24) 1 | 25) 1 |
| 26) 3 | 27) 1 | 28) 4 | 29) 3 | 30) 2 |
| 31) 3 | 32) 2 | 33) 3 | 34) 4 | 35) 4 |
| 36) 3 | 37) 2 | 38) 4 | 39) 2 | 40) 2 |
| 41) 2 | 42) 2 | 43) 3 | 44) 4 | 45) 2 |
| 46) 1 | 47) 1 | 48) 3 | 49) 4 | 50) 4 |
| 51) 2 | 52) 3 | 53) 2 | 54) 2 | 55) 1 |